తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలుసుకుని గోల్నాక డివిజన్‌లో తాజా రాజకీయ పరిస్థితిని వివరిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్
- గోల్నాక, మార్చి 26

పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం

హైదరాబాద్‌ను పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యమని జీహెచ్ఎంసీ శానిటైజేషన్ సూపర్‌వైజర్ వి.గోవర్ధన్ అన్నారు. మంగళవారం భోలక్‌పూర్‌లోని బాకారంలో రోడ్లపై చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లోని బాకారం, ఇందిరానగర్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్స్(ఎస్ఎఫ్‌వో) హరినాథ్, మోహన్‌దాస్, ఆంజనేయులు, రాజేశ్, గంగాధర్, రజ్వీ, నవీన్, హరికుమార్, విజయలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.
- కవాడిగూడ, మార్చి 26

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన జంగాల అనిల్‌కుమార్ యాదవ్

కాచిగూడ, మార్చి 26 : మాజీ సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను గెలిపిస్తాయని అఖిల భారత యాదవ మహాసభ అంబర్‌పేట నియోజవవర్గం కన్వీనర్ జంగాల అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలని పిలుపుచ్చారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌ని గెలిపించి, హైదరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లను చిత్తుగా ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు.

కేటీఆర్‌కు కృతజ్ఞతలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నాయకులు కల్వకుంట్ల తారకరామారావుకు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.**- అబిడ్స్, మార్చి 26**

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

మెహిదీపట్నం, మార్చి 26 : ముఖ్యమంత్రిగా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపునకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశానికి నాంపల్లి నియోజకవర్గం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు నాయకులు, కార్యకర్తలు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్, డివిజన్ల అధ్యక్షులు మెట్టు నట్‌రాజ్, చెన్నబత్ని లక్ష్మీనారాయణ, అభిషేక్ రాజ్, జకీఉల్లా, అహ్మద్ అలీ పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరా పరిశీలన

అంబర్‌పేట, మార్చి 26 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ పాములబస్తీలో నల్లాల్లో కలుషిత నీటి సరఫరాపై ' తాగునీటిలో మురుగు నీరు కలుషితం ' శీర్షికన 20 రోజులుగా కలుషిత నీరు సరఫరాపై ' నమస్తే తెలంగాణ' లో 25న వచ్చిన వార్తా కథనానికి వాటర్ వర్క్స్ అధికారులు స్పందించారు. డివిజన్ కార్పొరేటర్ వాటర్‌వర్క్స్ అధికారులను తీసుకొని మంగళవారం ఉదయాన్నే పాములబస్తీకి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. కార్పొరేటర్ బి.పద్మ, వాటర్‌వర్క్స్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, సీవరేజీ సిబ్బంది యాదయ్యలతో కలిసి బస్తీలో సమస్యను తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, బాలాజీ, మమత పాల్గొన్నారు.

పాములబస్తీలో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి సమస్య వివరాలు బస్తీవాసులను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

హైదరాబాద్ జిల్లా వ్యవసాయశాఖ మాజీ డైరెక్టర్ మాణిక్‌రావు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డితో కలిసి మాణిక్‌రావును రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం అని మాణిక్‌రావు అన్నారు.**- అబిడ్స్, మార్చి 26**

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ ఏరియా దవాఖానలో మంగళవారం స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధులపై కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో గోల్కొండ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంఓ వినాయకరావు , డాక్టర్లు వి.హరిరాం, జి.శశికాంత్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, మార్చి 26**

తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎండీసీ) చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఏరావత్రి అనిల్‌కుమార్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సంపత్, బండారు శ్రీనివాస్ **- కార్వాన్, మార్చి26**

మహిళలతోనే అభివృద్ధి జరుగుతుందని హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ రాయల్, హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘసేవకురాలు కె.సంజనను సన్మానించారు. కార్యక్రమంలో లయన్ ఆకుల రవీందర్‌రావు, ప్రతినిధులు పాల్గొన్నారు. **- కాచిగూడ, మార్చి 26**

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు అవసరమని జనని ఫౌండేషన్ అధ్యక్షులు రాచకొండ మల్లేశ్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి కట్టెలమండిలోని ఆంధ్రా విద్యాలయ ఉన్నత పాఠశాలలో ఇంకుడు గుంతల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చల్లా శ్రీనివాస్ రెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు. **- అబిడ్స్, మార్చి 26**

కేంద్ర మంత్రి పర్యటన

రత్నానగర్ నూతన కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, మార్చి 26 : కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం నల్లకుంట డివిజన్‌లోని రత్నానగర్, సత్యానగర్‌లో కార్పొరేటర్ వై.అమృతతో కలిసి పర్యటించారు. సత్యానగర్, రత్నానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, రత్నానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి.నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శి వీరయ్యగౌడ్, బస్తీ వాసులు ఎస్.లక్ష్మణ్‌గౌడ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేస్తున్నాం..

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మంగళవారం నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, ఎమ్మెల్సీ రహమత్ బేగ్, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ ఎంపీని కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. స్పందించిన ఎంపీ ప్రజల కష్టాలను దూరం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. **- మెహిదీపట్నం, మార్చి 26**

నీటి సమస్య లేకుండా చూడండి

ప్రజలకు వేసవిలో నీటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం టోలిచౌకిలో పలు డివిజన్ల నాయకులు ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌ను కలిసి నీటి సమస్యలపై ఫిర్యాదులు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జలమండలి అధికారులు వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. **- మెహిదీపట్నం, మార్చి 26**

హుండీ ఆదాయం రూ. 1,43,570

కవాడిగూడ, మార్చి 26 :దోమలగూడ శ్రీహనుమాన్ ఆలయం హుండీని మంగళవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు బి. సురేఖ, కార్యనిర్వహణాధికారి ఎం. దేవనాథం, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్ సమక్షంలో ఉదయం 11 గంటలకు మూడు నెలలకు సంబంధించిన 3 హుండీలను లెక్కించగా రూ. 1,43,570 ల ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన పూజారులు ప్ర భు, మహేందర్, ఆలయ కమిటీ మాజీ సభ్యులు గద్దె వేణుగోపాల్, జంగా పరమేశ్వర్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, ల క్ష్మీనారాయణ, వై. సంతోష్ కుమార్, రాహుల్, వీడీ నర్సింగ్ రావు, వెంకట్‌రెడ్డి, సంజయ్ సింగ్, లక్ష్మణ్, సురేశ్, శేఖర్, కరుణాకర్, రాము పాల్గొన్నారు.

ఉచిత కుట్టుశిక్షణ

కాచిగూడ,మార్చి 26: అంబర్‌పేట శ్మశాన వాటిక ప్రబంధక కమిటీ ఆధ్వర్యంలో హర్రస్‌పెంట శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉచితంగా కుట్టుశిక్షణ ఇస్తున్నామని కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. మంగళవారం నింబోలిఅడ్డాలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రతిబ్యాచ్‌కు 90 రోజులు పాటు స్టిచింగ్, కటింగ్ శిక్షణ ఉంటుందని, అనంతరం బెస్ట్ ఫర్నామెన్స్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. వివరాలకు 7286070331లో సంప్రదించాలని కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

కాచిగూడ, మార్చి 26 : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో డిప్లామా, బీఎస్సీ ఫ్యాషన్, టెక్నాలజీ కోర్సులకు యువతులు, మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నిఫ్ట్ డైరెక్టర్ కె.రాముయాదవ్ తెలిపారు. మంగళవారం నిఫ్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆసక్తిగల వారు 9030610033 / 55లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నాటకాలను పరిరక్షించుకోవాలి

రవీంద్రభారతి, మార్చి 26 : నాటకాలను పరిరక్షించుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. రవీంద్రభారతిలో అంతర్జాతీయ రంగస్థల దినోత్సవం సందర్భంగా రసరంజని 31వ వార్షికోత్సవంలో భాగంగా నాటకోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీ రమణాచారి విచ్చేసి జ్యోతి ప్రజ్వనలం నాటకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, రసరంజని సంస్థ నిర్వాహకులు దుగ్గిరాల సోమేశ్వరరావు, హనమంతరావు, కామేశ్వరరావు, నటరాజ్, మోహన్ సేనాపతి పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేసి నాటకాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ కేవీరమణాచారి

రంజిపజేసిన ' నివురు ' నాటకం..

రసరంజని నాటకోత్సవంలో భాగంగా తొలిరోజు నివురు.. అపరాధ పరిశోధక నాటకాన్ని ప్రదర్శించారు. తులసి బాలకృష్ణ రచించి, దర్శకత్వం వహించారు. మితిమీరిన ఆదిపత్యం, అహంకారం, నోటి దురుసుతనం, కట్టుబాట్లను దాటి ప్రవర్తించడం వలన జీవితంలో ఎదురయ్యే పరిణామాలపై చక్కని వివరణ ఇచ్చారు.

తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో మంగళవారం నిర్వహించిన కళార్చన కార్యక్రమంలో సాంస్కృతిక గీతాలాపన చేస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు
– కార్వాన్, మార్చి 26

ఆసియా రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయి

కవాడిగూడ, మార్చి 26 : ఆసియా రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అన్నారు. మంగళవారం దోమలగూడలోని ఏవీ కళాశాలలో ఏవీ కళాశాల, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏసియన్ స్టడీస్ ఆధ్వర్యంలో ' ఆసియా భౌగోళిక –రాజకీయ సవాళ్లు'పై జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బీం బహదూర్ సుబ్బా, రాజకీయ విశ్లేషకులు గిరిధర్ మామిడి, ఏవీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రాజలింగం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏసియన్ స్టడీస్ సెక్రటరీ డాక్టర్ గీతారెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ బుచ్చిరెడ్డి సదస్సును ప్రారంభించారు. ఏవీ కళాశాల ప్రిన్సిపాల్ రాజలింగం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటం సందర్భంగా నిజాం కాలంలో తెలుగు భాషను అభివృద్ధి చేయాలనే ధృడ సంకల్పంతో కొండా వెంకట్‌రెడ్డి, ఏవీ కళాశాలను స్థాపించారని గుర్తు చేశారు. ' రాజకీయ అంశాలు, ప్రాంతీయ సవాళ్లు' పై డాక్టర్ బీం బహదూర్ సుబ్బా మాట్లాడుతూ.. చైనా రాజకీయ ఆర్థిక పరిస్థితులను వివరించారు.

జ్యోతి వెలిగించి జాతీయ సదస్సును ప్రారంభించిన ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి

మ్యారేజ్ బ్యూరో వ్యవస్థను గుర్తించాలి

మ్యారేజ్ బ్యూరో ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగాతామని ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరోస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ఫౌండర్, ప్రెసిడెంట్ బీఎం.అర్జున్‌రావు అన్నారు. ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరోస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆత్మీయ సమ్మేళనం మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ రావు మాట్లాడుతూ.. మ్యారేజ్ బ్యూరో వ్యవస్థను గుర్తించాలన్నారు. మ్యారేజ్ బ్యూరోస్ ఒక చట్టం తెచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. జేఏసీ మాల కమ్యూనిటీ అధ్యక్షుడు సుమన్‌పాల్గొన్నారు. **- చిక్కడపల్లి, మార్చి 26**

యశోద ఆర్గానిక్స్‌కు ఇన్నోవేటివ్ అవార్డు

ది కనెక్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని యశోద ఆర్గానిక్స్ సంస్థకు ఇన్నోవేటివ్ బిజినెస్ అవార్డు అందజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ హెడ్ జయేశ్‌రంజన్, యశోద ఆర్గానిక్స్ ప్రొప్రైటర్ జి.అశోక్‌కుమార్ అవార్డును అందుకున్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య వారికి అవార్డు అందజేశారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఆరేండ్లుగా గానుగ నూనెలు, ఆర్గానిక్ సిరిధాన్యాలు, పప్పులు సరైన ధరలకు విక్రయిస్తున్నందుకు అవార్డుకు ఎంపిక చేశారన్నారు.
- చిక్కడపల్లి, మార్చి 26

కాలిగ్రఫీ పోటీల్లో.. ప్రథమ బహుమతి

అంబర్‌పేట, మార్చి 26 : నారాయణ విద్యాసంస్థల రాష్ట్రస్థాయి కాలిగ్రఫీ పోటీల్లో డీడీ కాలనీకి చెందిన నారాయణ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి సాహితిప్రియకు ప్రథమ బహుమతి వచ్చింది. ఉపాధ్యాయ విభాగంలో ఉపాధ్యాయురాలు స్వాతి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ పి.శరణి, జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్, ఆర్ అండ్ డీ మహేశ్వరి, కో–ఆర్డినేటర్స్ ఆజాద్, లక్ష్మి, భవాని, నూర్జహాన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సవిత, వైస్ ప్రిన్సిపాల్ వి.సుజాత ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి సాహితిప్రియ, ఉపాధ్యాయురాలు స్వాతి లను అభినందించారు.

IN THE COURT OF THE HONBLE ADDL JUNIOR CIVIL JUDGE AT VIKARABAD
I.A No. 394 OF 2022
IN
O.S No. 30 of 2020

Between:
Smt Vimala ...Petitioner/Plaintiff
AND
Smt. Padmamma & Others ...Respondents/Defendants

To,
2. C. Sirisha W/o G. Eswaraih
Aged about 59 Years, Occ: House wife
R/o H.No 13-6-446/32, Kojjeti Enclave, Gudimalkapur, Hyderabad-500028
3. M/s. Crystal Dwellings Pvt Ltd.
Rep by its Managing Director
Mr. Surath Singh Malhotra,
S/o. Jagadish Singh Malhotra,
Aged about 65 years, Occ: Business
R/o H.No 8-2-608/M/3, Road No. 10, Banjara Hills, Hyderabad-500034,

NOTICE

Take notice that the petitioner/plaintiff has filed the above petition under order 26 Rule 13 R/W SEC 151 C.P.C. for appoint commissioner - Advocate In the above case for partition of the suit property i.e. Sy.No 320/AA/2 adm Ac.3-22 Gts., Situated at Tekulapalli Village, Mominpet Mandal, Vikarabad District., as per the preliminary Decree and to allot the physical possession of the suit property with meats and bounds against the respondents/defendants and the same is coming for your appearance and the same is posted to 03-05-2024 for your appearance, as such you are may appear either in person or through your advocate on 03-05-2024 at 10.30 AM at the above mention court, failing which the matter will be decided on merits.

"BY ORDER"

Sd/- S. JANGAIAH, Advocate
O/o. Chamber, 4-3-108, Ananthagiri Road, Vikarabad, Telangana State-501101
Cell No. 98494 73421